## పెద్దకథ



# డాంబికుడు

జి. లక్ష్మీనారాయణ
జి. సీతాకుమారి

తన మేజాపై అంతెత్తు పేర్చబడిన ఫైళ్లలో తలదూర్చి మానసికంగాను, భౌతికంగాను కూడా వాటిలో లీనమైపోయిన సూపరింటెండెంటును సమీపిస్తూ "గుడ్ మార్నింగ్ సార్!" అని స్టైలుగా విష్ చేశాడు యు. డి. సి. మోహనరావు.

తల దించుకునే, చేతి వాచీ చూసుకుని, "ఫార్టీ ఫైవ్ మినిట్స్ లేట్" అని ఆక్షేపణగా అనేసి ఆయన తిరిగి ఫైళ్ళలో మునిగిపోయాడు.

అంతలోనే "దొరసాని పిలుస్తోంది సార్!" అంటూ బిళ్ళ బంట్రోతు ప్రత్యక్షమయ్యాడు. "వస్తున్నా" అంటూ శకీమని సీటులోంచి లేచి, ఒక ఫైలందుకుని చకచక చక్కాబోయాడు.

"దొరసానా? దొర లేడుగా ఆసానికింకా?" సాటి గుమాస్తా శంకరాన్ని వెటకారంగా అడిగాడు మోహన్.

"దొరసానో! దొమ్మరిసానో!" అంటూ

పెళ్ళిచూపుల్లో మిస్సయిన మిస్సే అండర్ సెక్రటరీగా వస్తే, ఆ పిల్లని పెళ్ళాడ నిరాకరించిన మోహనుడి పిరికిగుండె చప్పుళ్ళు—ఇంతకీ పెళ్ళాం దగ్గరా పిల్లే, ఆఫీసులోనూ పిల్లే—ఓ గుమాస్తా పిల్లి కంగారు కథ!

ఎగతాళిగా తాళం వేశాడు తన మిత్రుడికి.

అంతలో ఖంగారు ఖంగారుగా సూపరెంటెండెంటు తిరిగివచ్చి "నిన్ను నమ్ముకుంటే గంగలో దింపుతావు- యూ లెట్ మీ డౌన్ వెరీ బేడ్లీ" అని మోహన్‌రావుని కరకుగా విమర్శిస్తూ మరో ఫైలు అందుకుని హడావుడిగా వెళ్ళిపోయాడు.

"దొరసావంటే మనవాడికి అంత హడలెందుకో?" అని అడిగాడు మోహన్.

"మనవాడు అసలే కన్‌ఫ్యూషన్ మాస్టర్‌గా!" అన్నాడు శంకరం.

"రోజుకి పదిసార్లైనా సూపర్నెంటుని పిలుస్తుంది - మన్ని ఒక్కసారీ పిలవలేదూ - ఎంచేతో?" ప్రశ్నించాడు మోహన్.

"అంతస్తు అడ్డు వచ్చిందేమో!" అని సందేహాన్ని ప్రకటించాడు శంకరం.

"కాదు. మన మంటే హడల్....... ఎంతైనా ఆడపిల్ల కదా!" ఆడంబరంగా అన్నాడు మోహన్.

ఇంతలో సూపరింటెండెంటు తిరిగి వచ్చి కుర్చీలో కూలబడ్డాడు. మోహన్, శంకరు ముఖాలు చూసుకుంటూ పనిచేయడం అభినయించారు.

"కిందా మీదా పడి ఇవాళ్టికేదో సర్ది చెప్పానుగాని నిన్ను ముందే హెచ్చరిస్తున్నాను. నీ సీటులో డిలేస్ లేకుండా మిక్కిలి జాగ్రత్తపడు" అని సీరియస్‌గా అన్నాడు సూపరింటెండెంటు.

"డిలేస్ ఏవిటండీ?నా చేతికొచ్చి ఒక్కరోజేగా అవుత. ఇక వరసగా నాలుగు రోజులు హాలిడేసొచ్చె. తర్వాత రెండు రోజులు లీవులో ఉన్నాను. శలవు మీరే సేంక్షను చేశారుగా?"

"అవుతే నన్నే తప్పు పడుతున్నావే! నిజమే. నిన్ను నమ్మి లీవ్ మంజూరు చెయ్యడం నాదే పొరపాటు! అర్జంటుగా మర్నాడే పుటప్ చెయ్యమని ప్రత్యేకంగా పిలిచి చెప్పి నా చేతికచ్చింది. వెంటనే ఎండార్సు చేసి నీకిచ్చాను. మంచితనంగా లీవిచ్చానని ఉడాయించడమేనా? నీ బాధ్యత నువ్వు గుర్తించక్కర్లేదూ? ఆ వెళ్ళడం వెళ్ళడం వారం రోజులకు కనిపిస్తావా? మెత్తగా ఉన్నానని ముంచెయ్యడమేనా? ఏం మనిషివయ్యా!"అని చీవాట్లు పెట్టాడు.

"అది కాదు సార్. మీరింత మెతగ్గా వుంటే లాభంలేదు సార్. లేనిపోనివన్నీ మీ నెత్తి నేసుగుని మమ్మల్ని బాధపెడితే ఎట్లాసార్? గవర్నమెంటిచ్చిన హాలీడేసే గదా. మన మంచి చెడ్డలు కొత్త ఆవిడ కూడా గమనించకపోతే ఎలాగసార్? మీరు నిక్కచ్చిగా చెప్పెయ్యాలి సార్. మా స్టేఫ్ వర్కు చెయ్యరు అని మా మీద తోసెయ్యండి. మేము జవాబు చెప్పుకుంటాం, మీకంత ఇదిగా వుంటే...."

"గురువుకే నామాలు పెట్టించేట్టున్నావే. ఆ మాదిరి చెబితే, 'అబ్బాయీ. సూపరింటెండెంటు గిరికి నువ్వు అనర్హుడివి.' అంటుంది. తెలుసా?" అన్నాడు.

"అనేసిందేమోరా!" అని శంకర్ చెవిలో మెల్లగా అన్నాడు మోహన్.

"ఆ ఖంగారు చూస్తే అలాగే ఉంది." అంటూ ఏకీభవించాడు శంకర్ కూడా.

"సార్ అన్ని పదవులూ ఆడవాళ్ళే వెలిగిస్తే ఇక మగాళ్ళు ఎక్కడ చచ్చేది సార్? మగాళ్ళ సంసార తాపత్రయాలు ఈ ఆడమళయాళానికి ఎలా బోధపరిచేది సార్?" అని మోహన్ ప్రశ్నించాడు.

"నీకంత బాధగా వుంటే ఉద్యోగానికి రాజీనామా యిచ్చి రాజకీయ నాయకుడివై ఆందోళన చెయ్యి. కాని నా టైం వృధా చెయ్యకు. మనం ఇరవై నాలుగు గంటలు ప్రభుత్వ సేవకులం. అవసరం వచ్చినప్పుడు హాలీడే లేదు. గీలీడే లేదు. ఖచ్చితంగా మన విధి నిర్వర్తించాల్సిందే" అని రూలింగిచ్చాడు సూపరింటెండెంటు.

పని చేసే మూడ్‌లో లేడు మోహన్. చల్లాచెదురైన కాగితాలను సర్దుకుంటూ, "సార్ నా టేబిలు ఆంజనేయుడు ధ్వంసం చేసిన అశోకవనంలా ఉంది. వీటిని ఒక ఆర్డర్‌లో పెట్టడానికే పడుతుంది మధ్యాన్నందాకా." అని సాకు చెప్పాడు.

"ఒరే. నీ ఫైళ్ళు కింద మీదులుచేసింది మన హనుమంతరావుగారేరా!" అని చెవిలో ఊదాడు శంకర్.

చిన్నబుచ్చుగున్న సూపరింటెండెంటు అదేమీ పట్టించుగోనట్టు మరో పనిలో నిమగ్నమయ్యాడు.

* * *

"అయ్యగార్ని అమ్మగారు పిలుస్తున్నారు."

"అయ్యగారెక్కడికెళ్ళారో మీ అమ్మగారికి తెలీదా?" వెటకారంగా అడిగాడు మోహన్‌రావు.

"అడిగి రమ్మంటారా?" అని ప్యూను వెళ్ళబోయాడు.

"ఈవేళ సెలవు పెట్టారు.... ఒంట్లో బాగాలేదుట" అంటూ తాను కలగచేసుకుని లీవ్‌లెటరు యిచ్చాడు శంకరం.

మరికొంత సేపటికి తిరిగివచ్చి "మిమ్మల్ని రమ్మంటున్నారు.... ఇది మీ ఫైలేగా" అని పిలుచుకెళ్ళాడు.

"నక్కని తొక్కొచ్చేవురా. కంగ్రాచ్యులేషన్సు" అన్నాడు వెళ్ళే శంకరంతో మోహన్.

చాలాసేపటివరకు శంకరం రాలేదు. మోహన్‌కి వ్యగ్రత అధికమైంది. ఇంటర్వెల్లో కూడా రాకపోగా కొంతసేపు ఎదురుచూసి యిక తానొక్కడే కాంటీన్‌కెళ్ళాడు.

తాను తిరిగి వచ్చేసరికి శంకరం ఫైల్సు చూసుకుంటున్నాడు.

"ఏం విశేషాలు. కాఫీకి రాలేదేం?" అని అడిగాడు.

"పుచ్చుకున్నా!" అన్నాడు.

"ఎక్కడ?"


"ఆఫీసర్ దగ్గర!"

"దోసులా!?" అని అడిగాడు. మోహన్‌కి నమ్మకం కలగక.

"కాదురా. బిస్కట్లతోసహా కాఫీయే పుచ్చుగున్నాను." అన్నాడు.

"నిజంగానా!"

"అబద్ధం చెప్పాల్సిన ఖర్మ ఏంరా?"



"అసలేం జరిగింది చెప్పు.... ఇంతకీ ఎందుకు పిలిచినట్టు?" కుతూహలాన్ని అణచుకోలేక వివరాలు అడిగాడు.

"చాలా మంచావిడరా!" ఒక్క ముక్కలో తన అభిప్రాయం ప్రకటించాడు శంకరం.

మోహన్ ఆశ్చర్యానికి మేరలేకపోయింది.

"జరిగిన భాగవతం చెప్పరా, అట్టే చంపక." అని శంకరాన్ని తొందర చేశాడు.

"అదే. నేను ఆర్డర్సుకి పుటప్ చేశానే ఆ కేసు గురించి పిలిచింది.... కేసు వివరిస్తున్నాను. ఇంతలో ఒకాయన వచ్చారు. "ఏవండీ. నేను జ్ఞాపకమున్నానా? చాలా పెద్దవారై పోయారు!" అని వస్తూనే పలకరించాడు. "మిమ్మల్ని ఎలా మరుస్తాను చెప్పండి?" అంటూ ఆవిడ కాఫీకి ఆర్డరిచ్చింది...."

"లవర్ అయి ఉంటాడా?"

"నీ బొంద. ఏభై ఏళ్ళుంటాయి.... తర్వాత వస్తానని ఆఫర్ చేశాను. నోరు చప్పరిస్తూ ఉండవలసిన పరిస్థితినితప్పించుకోవాలనే ఉద్దేశంతో 'ప్లీజ్ స్టే ఆన్.... అర్జంటు కేసు' అని గుర్తు చేసింది. విమోచనం లభించనందుకు మొహం వాలేసుకున్నాను. ఇంతలోనే 'కమాన్ మిస్టర్ జాయిన్ అజ్!' అని ఆదరంగా ఇన్వైట్ చేసింది. నిజంగా నమ్మలేక పోయాను...."

డంగ్ అయిపోయి ఉంటావు.

"నీ మొహం. వేళాకోళం కాదురా. అసలు చెప్పడం మరిచాను. వెడుతూనే ఆవిణ్ణి విష్ చేశాను. ఆవిడ తిరిగి విష్ చేసింది. కొందరైతే అసలు చూడనట్టే నటిస్తారు కొంతసేపటిదాకా, అక్కడికి తామేదో యమ బిజీగా ఉన్నట్టు. పైగా కూర్చొమ్మని కుర్చీ చూపించింది. క్లార్కు తమతో సమానంగా కూర్చోడం నామర్దాగా భావించి గంటల తరబడి నిలబెట్టి మాట్లాడే ఆఫీసర్లు ఎందరు లేరు?"

"నిజమేకాని అతి మంచితనం పనికిరాదు. డిసిప్లిన్ చెడిపోతుంది. అడ్మినిస్ట్రేషన్ దెబ్బతింటుంది. ఆడది పెత్తనంచేస్తే మరేం జరుగుతుందిలే" అంటూ అడ్డుపుల్ల వేశాడు.

"నీ మొహం. ఆవిడ ఎంత చక్కగా వ్యవహరించిందో తెలుసా. నాకు స్టే ఆర్డరిచ్చి ఆ విధంగా తనకు అర్జంటు పనుందని, తీరిక లేదని అతిధికి నోటీసిచ్చింది. మరొకవంక కాఫీ వగైరా తెప్పించి ఆదరణకు లోటు రానివ్వలేదు. ముక్తసరిగా కుశలప్రశ్నలువేసి ఫైలుచూడ్డం ప్రారంభించింది. ఫైలు చూస్తూనే అతని ప్రశ్నలకు జవాబు చెప్పడం మొదలెట్టింది. పరిస్థితి గ్రహించి కాఫీ ముగియగానే ఇక జాగుచేయక ఆయన నిష్క్రమించాడు...."

"ఐనా ముసలాడితో ఎక్కువగా ఏం మాట్లాడుతుందిలే...."


"నాతో మాట్లాడిందనీ, నిన్ను పిలవలేదనీనా నీ ఏడుపు?"

"నన్ను పిలిస్తేనా - దానికి ఎడ్మినిస్ట్రేషన్ ఏవిటో నేర్పిస్తాను."

"ఆఫీసర్ కదా....కాస్త గౌరవంగా మాట్లాడరా."

"ఎంతగా మారిపోయావురా! ఆశ్చర్యంగా ఉందే.... మొత్తానికి మాయచేసి నిన్ను బుట్టలో వేసుకుంది."

శంకరం జవాబు చెప్పక ఫైలు చూసుకోడం మొదలెట్టాడు.



డా॥పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్, వైద్యాచార్య హస్త ప్రయోగం. వరము బలహీనత, అంగము చిన్నది గుట, శీ(ఘస్ఖలనము, శుక్ల నష్టము, సుఖరోగములకు మూవ విత వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రా వ్ూ స్ క్లి ని క్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

SUVARNA

REGD.

బాదండి ముఖ్యంగా అలస్యమైన,

క్రమముగా కాక పోయిన బాధతో కూడిన,

VIALED PACKING 12 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21

తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటీ తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.

తెల్ల వెం(ట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేష్‌రంజన్' ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెం(టుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెం(టుకలను నల్లవిగా మార్చి, అటుపైన నల్లని వెం(టుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు (వాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN (S-5)
p. o. Katri Sarai (Gaya)

"ఇంతకీ కేసు గురించి ఏమని నిర్ణయించిందో చెప్పావుకాదు."

"పునరాలోచించి పుటప్ చెయ్యమంది" ముక్తసరిగా బదులు చెప్పాడు.

చేతకానితనానికి వేరే నిదర్శనం కావాలా. అయినా డిస్కషన్ను పెట్టుకునే వాళ్ళు అర్హత్సు పాస్ చెయ్యలేరు."

"అదికాదురా. అనవసరంగా ఆవిడ మాట్లాడదు - ఒకరిని మాట్లాడనివ్వదు. కేసు చెప్పగొస్తూంటే నాకు (బ్రేకు వేసింది. 'ఆన్సరు టు ది పోయింట్' అన్న ధోరణిలో నన్ను (ప్రశ్న లడిగింది. క్షుణ్ణంగా చదివింది కాబోలు ఫైలు యిస్తే పసికట్టేసింది. అందులో లేని విషయాలను కెలికి కూపీ లాగడానికి చూసింది. యమ జ్ఞాపకశక్తిలా ఉంది. కాగితాలు చూడకుండానే అడుగుతూ వచ్చింది - ఫలానా చోట ఈ విధంగాను, మరొకచోట యింకోరకంగాను - ఒకే రకమైన రెండు కేసుల్లో పరస్పర భిన్నమైన నిర్ణయాలు ఎందుకు చేశారు అని సవాలు చేసింది....

"చెప్పలేకపోయావా - నువ్వు సవాలు చెయ్యాల్సింది డిప్యూటీ సెక్రటరీని గాని, నన్ను కాదని...."

"ఆ విషయం చెప్పాను. కాని పోలసీ మేకింగ్‌లో పాల్గొనేందుకు సామాన్య ఉద్యోగికి కూడా అవకాశం ఉండాలని, అవుతే ఆఫీసరు చేతిముద్ర వేసే యంత్రంగా మారిపోరాదని ఆవిడ అభిప్రాయం. 'నేను పొరపాటు చేస్తే నిర్భయంగా అభ్యంతరం చెప్పండి. నాది తప్పని నాకు నచ్చ చెబితేఅందుకు అభినందిస్తానుగాని ఆ(గహించను. సరిదిద్దుకోడానికి ఏ మాత్రం నామర్దా పడను' అంది."

"పని పట్టుబడేవరకు ఈ కుర్రకారు ఆఫీసర్లంతా అంతే. ఆ తర్వాత ఒకటే బాసింగు" అని మధ్యలో వ్యాఖ్యానించాడు.

"పట్టుబడ్డ మేంటీ ఒకటే అదరగొట్టేస్తూంటేను - కింది వారినీ, మీది వారినీ కూడా. ఆ డిప్యూటీ సెక్రెటరీ గురించి ఏమందో తెలుసా....ఉన్నతాధికారి అంత బాధ్యతారహితంగా వ్యవహరించడం చాలా సీరియస్ విషయం అనీ, దానిని తాను సెక్రటరీ దృష్టికి తేదలచుకున్నాననీ ఆ డిప్యూటీ సెక్రెటరీని మందలించడం జరిగేట్టు తాను చూడదలచుకున్నాననీ పట్టుదలగా మాట్లాడింది.... ఆ సందర్భంలోనే హెచ్చరించింది. పై వారి పొరపాట్లను ఎత్తి చూపేందుకు కిందివారు వెనకాడరాదని, వెనక కొన్ని తప్పుడు నిర్ణయాలు జరిగి వుంటే వాటి ఆధారంగా మరికొన్ని తప్పులుచేసి సమర్థించుకోడాన్ని సహించేదిలేదని ముందుగానే చెబుతున్నాను. ముక్కుకి సూటిగా అంతా రూల్సు ప్రకారమే వెళ్ళాలి. రూల్సు నిర్లక్ష్యం చెయ్యడం జరిగినప్పుడు - వారు ఎవరైనాసరే - అందుకు సంజాయిషీ కోరడం జరుగుతుంది. ఈ గైడ్ లెన్సు దృష్ట్యా పునఃపరిశీలించి రేపు సూపరింటెండెంటు వద్యాక తొందరగా పుటప్ చెయ్యండి" అంది.

"ఒరే. నిన్ను బహువచనంలోనే పలకరించిందా?"

"అదేగా చాలా మందావిడ అని చెప్పాను. మర్యాద ఇచ్చి పుచ్చుగో అనే ధోరణి ఆవిడది. ఆదేశించేప్పుడు కూడా సున్నితంగా వ్యవహరిస్తుంది. నేనింకా ఫైలు గురించి ఆలోచిస్తూ అక్కడే కూర్చునేసరికి, "థేంక్యూ. ప్లీజ్ గెట్ బిజీ" అని చెప్పి మరొక ఫైలు అందుకుంది. నేను వెళ్ళొచ్చునని ఎంతో నాజూకుగా గుర్తుచేసింది. ఎ రియల్ జీనియస్" అన్నాడు.

"వెరీ గుడ్ - చాలా బాగుంది. ఆమెకు గురువు కాదలచుకుని చివరకు శిష్యపరమాణువు అయ్యావు. గ్లామర్‌కి తట్టుకోలేకపోయి ఉంటావు....అందకత్తెనా?"

"ఆవిణ్ణి చూస్తే అందాన్ని గురించి ఆలోచించవు. అందానికి అతీతంగా అతి హుందాగా ఉంటుంది. నిరాడంబరంగా ఉంటూ ఆదరంగా మాట్లాడుతుంది. వ్యక్తిత్వంగల మనిషి. మితభాషి. కాని ఆవిడ మాట్లాడే ప్రతి మాటలోను ఎన్నో పాయింట్లుంటాయి. ఆలోచించితేగాని జవాబు చెప్పలేనివిగా వుంటాయి. ఇక మరో విషయం యోచించడానికి వ్యవధి ఉండదు ఆవిడ సమక్షంలో. అందుకు అవకాశం కూడా ఆమె యివ్వదు....."

"నీ అడ్మిరేషన్ చల్లగుండా. అందంగా ఉంటుందా? ఉండదా? ఒక్క మాటలో చెప్పు."

"అందానికే అందం తెస్తుంది ఆవిడ హుందా. ఒంటి నిండా బట్టా, ముఖం నిండా కమ్మా - కళకళలాడుతూ ఉంటుంది."

"ఎ(రగా ఉంటుందా? నల్లగానా?"

"మధ్యస్తంగా ఉంటుంది.

"బిన్నా?.... బాబ్డ్ హైరా?"

"రెండూ కాదు. పింపులుగా జడేసుకుంది - పవిట మరుగైై కనపడని వాలు జడ...."

"ఆభరణాలేమన్నా....?"

"హుందా ఒక్కటే ఆమె ఆభరణం. నగానట్రా బొత్తిగా పెట్టుకోనట్టే ఉంది. ఒంటి సన్న కాసినీ ఫేన్సీవే.... ఐనా

ప్రశ్నపరంపరతో నన్నిలా చంపకపోతే నేరుగా నువ్వెళ్ళి కళ్ళారా చూసి రాకూడదూ?"

"ఛీ ఛీ. పిలవని పేరంటంలా వెళ్ళి ఎగబడి చూడ్డానికి నే నంత చవటనా? కాకుంటే ఆమె ఏమైనా స్టారా? లీడరా?"

"స్టార్ కాకపోయినా ఆఫీసరుగా మనకి లీడరేగా" అన్నాడు శంకరం.

"అందుకే సమయం రానీ. నన్ను పిలిచినప్పుడు తప్పక చూస్తాను.... చూడ్డమే కాదు. నా తడాఖా చూపించి వస్తాను!" అన్నాడు అతిశయంతో మోహన్‌రావు.

"సరే. అంతవరకు ఆ ప్రసక్తి యిక తేకు" అంటూ టాపిక్ మార్చేశాడు శంకరం.

* * *

"అండర్ సెక్రటరీగారు పిలుస్తున్నారు." అన్నాడు బిళ్ళబంట్రోతు మోహన్ని చూస్తూ.

"నన్నా? అతన్నా?" అని మోహన్ ప్రశ్నించాడు అనుమానంగా.

"మిమ్మల్నే సార్" అన్నాడు బంట్రోతు.

"కంగ్రాచులేషన్సు మోహన్. కోరుకున్న కన్‌ఫ్రంటేషన్ లభిస్తోందిగా. ఇక నీ తడాఖా చూపించు.... విశేషాలు వివరంగా చెబుతావు కదూ" అని వీడ్కోలిస్తూ పంపించాడు శంకర్.

కాలరు పైకెత్తుకుని శంకర్ని సవాలు చేసి చూస్తూ టకటక ముందుకెళ్ళాడు మోహన్.

ఆఫీసరు ఆకారాన్ని ఊహించుకుంటూ ఆమెను గాభరాపెట్టవలసిన విధానాన్ని గురించి లోపల తర్కించుకుంటూ సెక్రెటేరియట్ కారిడార్సులో నడవసాగాడు. ఇంతలో గది సమీపించాడు. బంట్రోతు డోరు తెరిచాడు. దూసుకుగా లోన ప్రవేశించాడు.

కాని గీరగా వెళ్ళిన మోహన్ ఆఫీసర్ని చూసీ చూడగానే ఎందుచేతనోగాని బొత్తిగా బెంబేలుపడిపోయాడు. కొంతసేపటికిదాకా నోరు వెళ్ళబెట్టి చూశాడు ఆవిడకేసి.

"మీ పేరు?"

"గుడ్‌మార్నింగ్‌సార్!"

ఆవిడ అడగడము, అతను విష్ చెయ్యడము ఏక సమయంలోనే జరిగాయి.

పెదవులు బిగించి నవ్వు ఆపుకుంది. నిర్వికారంగా అతన్ని చూస్తూ "యువర్ నేమ్?" అని ఇంగ్లీషులో అడిగింది.

"ఏ-టూ" (A2) అని ఠక్కున చెప్పాడు.

"నంబరు కాదు. పేరు?" అని విసుక్కుంది.

"మోహన్‌రావు సార్!" అన్నాడు ఖంగారు పడుతు.

"మీరు గ్రాడ్యుయేటా?"

"ఎస్సార్!"

"ఇంగ్లీషులో పీకా?"

"నో సార్. ఐ గాట్ ఎ క్లాస్!" అన్నాడు గొప్పగా.

"దెన్ డోంట్‌యూ రీలైజ్ యువర్ మిస్టేక్?" అని రెట్టించి అడిగింది.

"ఎక్స్యూజ్‌మీ సార్...."అన్నాడు గాభరాగా. తాను అతివిధేయతతో మెలగుతున్నా ఆమె ఎందుకు తప్పుపడుతున్నదో తట్టక తికమకపడ్డాడు.

"వాట్ ఎ వండర్‌ఫుల్ ఫెలో యు వార్!" అంటూ ఆమె తన ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

అతని అభిమానం విపరీతంగా దెబ్బతింది.

"బెగ్ యువర్ పార్డన్ సర్, ది మిస్టేక్స్, ఇఫ్ ఎనీ, ఆర్ నాట్ ఇంటెన్షనల్" అని సవినయంగా పొంటెస్టు చేశాడు.

"ఎవిడెంట్లీ!" అని ఫకాలున నవ్వింది.

మయ సభలో ద్రౌపది చూసి నవ్విన దుర్యోధనునికన్నా ఎక్కువగానే భంగపడ్డాడు మోహన్‌రావు,

"స్త్రీలింగం సార్! సారుకి స్త్రీలింగం?" అని అవహేళనగా అడిగింది.

గాభరాకి మతిమరుపు తోడై తనకి ఇంతవరకు తట్టనేలేదు. బొత్తిగా తెలివి తక్కువగా ఆమె ఎదుట బయటపడ్డందుకు మిక్కిలి ఇదవుతూ మాటలు తడబడగా, "మె.... మ్మె.... మ్మె.... మే....డ.... మ్!.... సారీ. వెరీ సారీ. వెరీ వెరీ సారీ!".. అని ధారాళంగా క్షమాపణ చెప్పుకున్నాడు.


వచ్చింది మొదలు మోహన్ నిలుచునే ఉన్నాడు.

"సిట్ డౌన్. టేక్ యిట్ ఈజీ!" అని సముదాయించింది.

అల్లపురసం త్రాగినట్లు ముఖం పెట్టి ముళ్ళ మీద కూర్చున్నట్లు కూర్చున్నాడు చక్కటి ఆల్విను కుర్చీలో.

"ఈ నోట్ వ్రాసుకోండి." అంటూ డిక్టేటు చెయ్యబోయింది.

కూడా ఏమీ తెచ్చుకోలేదు మోహన్. అక్కడ బల్లమీదవున్న కాగితం ఒకటి అందుకుని ఆమె చేతులోవున్న పెన్ను



సంప్రదాయ మాధుర్యం

## మందార మకరందాలు

శ్లో॥ నమంతి ఫలినో వృక్షాః। నమంతి గుణినో జనాః।
శుష్క కాష్ఠశ్చ మూర్ఖశ్చ భిద్యతే నతు నమ్యతే॥

ఫలించిన చెట్లూ, గుణవంతులైన మనుషులూ నమ్రంగా వంగి వుంటారు. మూర్ఖులు, పళ్ళులేని చెట్లు నమ్రంగా వుండవు. అవి వంగడం అంటే విరగడం అన్నమాట.

కంఠస్థం చేయాలి

అడుగుతున్నట్లుగా ఆమెను చూశాడు.

"మిస్టర్. నా ముఖం చూస్తూ కూర్చుందుకుకాదు నిన్ను రమ్మంట. యూకెన్‌గో. సెండ్ మిస్టర్ శంకర్. హియరాఫ్టర్ కలం కాగితం లేకుండా ఎప్పుడూ రాకు" అని చివాట్లుపెట్టి పంపించేసింది.

బయటకొచ్చి ముఖం తుడుచుకున్నాడు మోహన్‌రావు. అతని రుమాలు తడసిపోయింది.

*   *   *

సుమారు మూడేళ్ళ క్రితం తన పెళ్ళిచూపుల ఉదంతం అది. తతంగం అంతా యథావిధిగా జరిపించబడింది.

చివరి క్షణంలో చేయబడిన ఒక సవరణను పురస్కరించుకుని అబ్బాయికి అమ్మాయితో ముఖాముఖి మాట్లాడేందుకు అనువుగా ప్రత్యేకమైన ఇంటర్‌వ్యూ అదనంగా ఏర్పాటు చేయబడింది.

"మీ పేరు?" తెలిసిన విషయాన్నే తెలియనట్లు ఆమెను అడిగాడు.

"సరోజ" తల దించుకునే జవాబు చెప్పింది.

"సరోజా!" నోరారా ఆమెను పిలిచాడు.

సరోజ మిక్కిలి సిగ్గుపడింది.

"బి. ఏ. చదువుకున్నావు ఏం చేద్దామని?"

ఆక్షేపణలా ఉందిగాని అదొక ప్రశ్నలా లేదు. ముఖ్యంగా అతని ఏకవచన ప్రయోగానికి ఆమె మిక్కిలి కించపడింది.

ఎంతైనా పరాయివాడు కదా.

"నిన్నే సరోజా!"

అతని గదమాయింపుకి ఆమె అతిగా గాభరా పడింది.

అయితే కొంచెం తమాయించుకుని, "ఇంకా ఆలోచించలేదు" అని నిమ్మళంగా జవాబు చెప్పింది.

"నీకు నేనంటే ఇష్టమేనా?" సూటిగా ప్రశ్నించాడు.

అటువంటి ప్రశ్నకు ఆమె సిద్ధపడలేదు. వాలేసిన శిరాన్ని మరింత దించుగుంది.

"చెప్పు సరోజా!" రెట్టించి, అడిగాడు.

"మా వాళ్ళు చెబుతారు" అని చల్లగా తప్పించుకుంది.

"మీవాళ్ళ ఉద్దేశం కాదు. నీ ఉద్దేశం చెప్పు. చదువుకున్న దానివి........గ్రాడ్యుయేట్‌వి...."

సమాధానం కోరడమేకాదు. అదేపనిగా ఆమెను దెప్పుతున్నాడు.

మౌనాన్ని వీడిచిపెట్టలేకపోయింది సరోజ.

"పోనీ నీ కిష్టంలేదా?"

ఆమెను చెడ్డ ఇరుకులో పడేశాడు. మౌనం అపార్థం చేసుకోగల ప్రమాదమేర్పడింది.

తన వాళ్ళు ఇన్నాళ్ళ పడ్డ శ్రమ అంతా ఇట్టే గంగలో కలిసిపోతుందని ఆమె బొత్తిగా భయపడింది.

తప్పనిసరిగా నోరు మెదపాల్సి వచ్చింది.

"అహఁ" అంది చచ్చేటంత సిగ్గుతో.

"అయితే ఇష్టమేనా?"

సరోజ గంగిరెద్దులా తల ఆడించింది.

అతను ఓ పట్టాన విడిచిపెట్టాడు కాదు.

సమాధానం పొందాలని స్థిరసంకల్పంతో ఉన్నట్లు గ్రహించింది. అప్పటికే దిక్కుతోచని సరోజకు యిక ఆవిధంగా తప్పించుకొనడ మొక్కటే శరణ్యమైంది. మౌనానికి తన తొలి విజయం అంతనికి గప్పకొరణమైంది.

"నా అభిప్రాయాలు వినవా." అంటూ ఆమెను ఆదేశించాడు.

"........" ఆమె మాట్లాడలేదు.

"నువ్వు ఉద్యోగం చెయ్యటానికి వీల్లేదు."

".... .... .... ...."

"ఏమంటావు?"

"అలాగే."

దించిన తల ఎత్తకుండానే బదులు చెప్పింది.

"నీకు వంట చెయ్యడం వచ్చా?"

"ఓ మాదిరిగా."

"అలా కుదర్దు. చక్కగా వండిపెట్టాలి. మా చెల్లెలు తర్ఫీదు చేస్తుంది."

"అలాగే."

"ఈ పని మనుషులు తరచు మానేస్తూ ఉంటారు. ఇంటి పనులు చేసుకోడానికి నామర్దాపడకూడదు."

"అలాగే"

అభిప్రాయ ప్రకటన పేరిట వరసగా అతను ఆదేశాలు జారీచేస్తున్నాడు. ఐనా ఊకొట్టక ఆమెకు తప్పిందికాదు.

"ఆడపడుచులు అంతగా చదువుకోలేదు. గ్రాడ్యుయేట్‌ని అన్న గీర్వాణం పనికిరాదు.."

".... .... ...."

"మాట్లాడవేం?"

అతి సున్నితమైన ప్రదేశంలో అతను దెబ్బ తీశాడు. ఎందుకు పోనిస్తూ అని విని విననట్లు ఊరుకుంది. కాని రెచ్చకొడుతూ రెట్టించి అడిగేసరికి ఆమె సహనం హరించుకుపోయింది.

మెత్తగా ఉంటే మొత్తబుద్ధి వేస్తుందిట. తన మంచితనాన్ని అపార్థం చేసుకున్నట్లున్నాడు.

"ఈ కాలంలో అంతగా చదువుకోని వాళ్ళకే ఆ గీర్వాణాలు!"

పేరి పేరి బ్రహ్మాస్త్రాన్నే ప్రయోగించి అతి అమాయకంగా అగుపించిన ఆ అమ్మాయి.

ఆ చిన్నది అంతగా పికారీ చెయ్యగలదని ఊహించలేకపోయాడు. ఆ హఠాత్పరిణామానికి పట్టాలు తప్పిన రైలు మోస్తరుగా అయోమయంలో పడిపోయాడు.

కొంత సేపటికిగాని తేరుకున్నాడు కాదు.

అప్పటి పరిస్థితిని పరిసరాలను సమీక్షిస్తూ ఆమెపై దెబ్బతీసేందుకు క్రొత్త మార్గాలు అన్వేషించాడు.

"సరూ!"

ఉండి ఉండి ఒక్కసారి అతిపసుపుగా ఆమెను పిలిచాడు.

ఆమె ఉలిక్కిపడింది. అతి సిగ్గుతో

అణిగిపోయింది అతని అతి చొరవకు తట్టుకోలేక.

తల తీసేసినట్టే అనిపించింది ఆమెకైతే.

"నీకూ-డా అభిరుచులుంటే చెప్పచ్చు. వినాలనుంది" అంటూ ఆమెను సముదాయించబోయాడు సమాన అవకాశాన్ని ప్రతిపాదిస్తూ.

కోపం ముంచుకురాగా కొంచెం కోలుకుని ధైర్యం పుంజుకుని కసిగా "థేంక్స్" చెప్పింది.

తర్వాత దురుసుగా సమాధానం చెప్పింది.

"అభిరుచులుండటం సహజమే. కాని వాటికంటె ముఖ్యమైనవి ఇచ్చి పుచ్చుకోడము, సరిపెట్టుకుపోడము జీవితంలో మిక్కిలి అవసరం.... షరతులంటూ ప్రత్యేకంగా నాకు లేవు."

జవాబు చెప్పడంకాదు. ఏకంగా ఎదురుదాడి చేసింది జబర్దస్తీగా. తన ధోరణి మొత్తం అతి నిశితంగా విమర్శించింది.

'దీని గీర్వాణం అణచేందుకైనా దీన్ని పెళ్ళి చేసుకు తీరాలి' అని తీర్మానించుకున్నాడు.

'మిడిసిపడకు. ఆ మూడుముళ్ళూ పడనీ. అప్పుడు చూతువుగాని నా తడాఖా' అనుకున్నాడు తనలో తానే.

కాని అంతటి అదృష్టానికి అతను నోచుకోలేదు. కట్నం విషయంలో తగాదా పడి పెద్దలు తన నిర్ణయాన్ని వీటో చేశారు.

పిల్లకీ, పిల్లాడికీ నచ్చితే కట్నానికేముంది అని ఒకరికొకరు ముందుకాళ్ళ బంధాలు వేసుకున్నారు ఆదిలో. తీరా అంతదాకా వచ్చేసరికి ప్రతిష్ఠంభన ఏర్పడింది.

మూడు వేలతో ఆరంభించి క్రమంగా ఐదు వేలదాకా వెళ్ళారు. ఏదో విధంగా సంబంధం స్థిరపరచుకోవాలనే సంకల్పంతో కడకు రెట్టింపు ధరకైనా అంగీకరించి మొత్తం ఆరువేలు క్రుమ్మరించటానికి సంసిద్ధత ప్రకటించారు.

కాని కట్నం ఆరు వేలు, ఆడపడుచు లాంఛనాలు వెయ్యిన్నూటపదహార్లు ఇవ్వవలసి ఉంటుందని, అందుకు కానీ తక్కువైనా ఒవ్పుకునేదిలేదని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. అంతేకాదు. తాము మాట నిలకడగల మనుషులమనీ. అప్పటికీ యిప్పటికీ ఒక మాటకే కట్టుబడి ఉన్నామనీ, ఇదేమీ కూరగాయల బేరం కాదనీ మాటలు మిగలడంతో అగ్గిమీద గుగ్గిలం వేసినట్లయింది. మాట పట్టింపులు రాగా చూపు మేరలో కనిపించిన పరిష్కారం ఎండమావిలా మాయమైంది.

ఆ విధంగా ఆనాడు తాను మిస్సైన అమ్మాయే ఈనాడు అండర్ సెక్రటరీగా తనపై బాస్ చేసిన మిస్. సరోజ అని చల్లగా తేల్చాడు తన మిత్రుణ్ణి అనంత ఆశ్చర్య సాగరంలో ముంచివేస్తూ.

* * *

"బిళ్ళ ఓడలవుతాయని, ఓడలు బిళ్ళవుతాయనీ సామెతగా చెప్పుకోగా విన్నాను. లోకంలో నూటికో కోటికో కాని అటువంటి సందర్భాలు ఉండవు: కాని ఆ శతాంశమో, శతసహస్రాంశమో నీవంతు కావడం మిక్కిలి దురదృష్టకరం. సృష్టి విలాసాన్ని నిరూపించడానికి నువ్వు దృష్టాంతం కావడం ఘోరంగా వుంది.... బొత్తిగా నమ్మశక్యం కాకుండా ఉంది. కొట్టవచ్చేట్లు కటిక నిజంలా కళ్ళకు కన పడబట్టిగాని లేకుంటే కట్టుకథగా ఎంచి నాకు నేనే కొట్టిపారేసేవాణ్ణి" అన్నాడు శంకరం తన ప్రగాఢ సంభ్రమాశ్చర్యాలను వ్యక్తం చేస్తూ.

"నాటి ఉదంతాన్ని నేటి సంఘటనతో జోడించి చూస్తే ఒక విషయం స్పష్టంగా అగుపిస్తోంది. ఉద్దేశపూర్వకంగాను, పథకం ప్రకారం నిన్ను అవమానించడం జరిగింది. నీ అవస్థను అర్థం చేసుకోగలను కాని జరిగిన దానిని విశేషంగా కలవరపడి ప్రయోజనం లేదు. నేను భయపడేది ముఖ్యంగా నీ భవిష్యత్తు గురించి. సీనియర్‌వి. ప్రమోషన్‌కి కనిపెట్టుకునున్నవాడివి. ఇంతలోనే పులి మీద పుట్రలా వచ్చి పడింది ఈ బెడద. ఆగ్రహానుగ్రహ దక్షురాలు. నీ జాతకమిప్పుడు ఆమె చేతుల్లో వుంది. అతి మంచికీ, అతి చెడుకీ-దేనికైనా సమర్థురాలు. తిరుగులేని పలుకుబడిగల మనిషి. ఆవిడ హోదా అలాంటిది-అంతశక్తివంతమైంది. స్త్రీబుద్ధి ప్రళయాంతకం అంటారు. ఇంతటితో ఊరుకుంటుందా అని నా అనుమానం. కక్షకట్టడానికే పూనుకుంటే నిన్ను సర్వనాశనం చెయ్యక మానదు. ఏకంగా కండెమ్ చేసెయ్యగలదు. ప్రమోషన్ ఇవ్వడం కష్టమేమో గాని ఆపడం బహు సులభం. అన్యాయంగా నువ్వు పతనమైపోతావు. ఇక క్లర్క్‌గానే రిటైరవుతావు" అంటూ తన భయ ఆందోళనలను బయటపెట్టి అప్పటికే భీతిల్లిన మిత్రుణ్ణి మరింత హడలగొట్టాడు శంకరం.

"నాకు బొత్తిగా మతిపోతోందిరా.... బుర్ర అసలు పని చెయ్యడంలేదు.... సన్నేం చెయ్యమంటావో కాస్త సలహా చెప్పి పుణ్యం కట్టుకోరా" అని మిక్కిలి దయనీయంగా మోహన్ ప్రాధేయపడ్డాడు.

దురభిమానము, దురహంకారము ప్రతి మాటలోను ఉట్టిపడగా, పరులను ఎల్ల




పసి బిడ్డకు జీర్ణసంబంధమైన బాధలు కలిగినప్పుడు...



సౌమ్యంగా పనిచేసే

అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్

బాధను అతి త్వరగా తగ్గిస్తుంది




కడుపునొప్పి, అజీర్ణము, ...
పళ్ళు వచ్చేటప్పుడు కలిగేబాధలు
మొదలైన వాటిలో దేనితోనైనా మీ పసిబిడ్డ బాధ పడుతూంటె
అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్‌తో
అతి త్వరగా ఉపశమనం కల్గించండి
త్వరగా సులభంగా తిరిగి మీ పసిబిడ్డ
ఆనందంగా నవ్వుతుంది.

గృహౌషధములు
తయారుచేయుటలో
తరతరాలుగా నమ్మకము
పాత్రమైన అమృతాంజన్ వారి
తయారి

అమృతాంజన్
లిమిటెడ్.

## తెల్ల మచ్చలు

మా ఆయుర్వేదిక్ మందు 3 రోజులు ఉపయోగించగానే. తెల్లమచ్చలు రంగు మారి మరి కొద్ది రోజులలో స్వభావసిద్ధమైన చర్మపు రంగుగా మారును. ఒకసారి ఉపయోగించి అది ఎట్లు పని చేయునో చూడండి. పై పూతకు మందు రు. 10/-లు. లోపలకు తీసుకొనుటకు రు. 10/-లు.

Samaj Kalyan (R.L-15)
P. O. Katri Sarai (Gaya).

## శుభవార్త!

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నముగను, బలహీనులను బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు కుష్ఠు, బొల్లి, క్యాన్సరు, సంతానము లేనివారు కూడా శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్సవల్ల సంపూర్ణ ఫలము బడయగలరు. ఈ చికిత్సవలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 3-00లు M. O. పంపవలయును.

శ్రీ యోగాశ్రమము
పెద వాల్తేరు పోస్టు
విశాఖపట్టణము


ప్పుడు ధిక్కరిస్తూ, అతిశయంతో ప్రగల్భాలు పలుకుతూ, శుష్క ప్రలాపాలతో ప్రొద్దుపుచ్చే ఆ మోహన్‌రావెక్కడ! అతి దీనంగా ఇప్పుడు తనని బ్రతిమిలాడుతున్న ఈ దౌర్భాగ్యుడెక్కడ! ఆ వైపరీత్యాన్ని తారతమ్యాన్ని తలచుకొని శంకరం మిక్కిలి చలించిపోయాడు.

పరిస్థితి బొత్తిగా చెయ్యి జారకముందే- ఆమె చెయ్యి జారకముందే- మనం జాగ్రత్తపడాలి.... మనం సూపరింటెండెంటుతో కూడా చెబుదాం పద. పెద్దవాడు, అనుభవజ్ఞుడూను. కాస్త స్థిమితంగా యోచించగలుగుతాడు" అంటూ ఆయనింటికి లాక్కెళ్ళాడు.

అభిమానం చంపుకుని. ముఖం జేబులో పెట్టు ‥ ని శంకరాన్ని అనుసరించాడు మోహన్.

ఎప్పుడూ తప్పుపట్టే సూపరింటెండెంటు కూడా ఆ నాటి మోహన్ దురవస్థ చూసి మిక్కిలి జాలిపడ్డాడు.

వ్యవహారంలోని మంచి చెడ్డలను, సాధకబాధకాలను కూలంకషంగా పరిశీలించిన మీదట ఆయన సలహా చెప్పాడు. "చాలా సున్నితమైన విషయం. ఇతరులు తలదూర్చడం అంత మంచి పని కాదు. నా జోక్యం వల్ల నీకు ఉపకారం జరగదు. అసలు ఇట్లాటి వ్యవహారాల్లో పబ్లిసిటీ పనికి రాదు. గుట్టుగా సరిదిద్దుకోవాలి. ఒక్కటే మార్గం నాకు కనిపిస్తోంది.... మీ ఆవిణ్ణి సరాసరి పంపించు. "ఫర్‌గెట్ అండ్ ఫర్‌గివ్" ధోరణిలో పరిష్కారం సాధించడం కష్టం అనుకోను.. నాకు రిఫర్ చేస్తే మాత్రం సదభిప్రాయాన్నే ప్రకటిస్తాను" అని హామీయిచ్చి అతన్ని తొందర చేసి పంపించేశాడు.

మోహన్‌కి ఏడుపొక్కటే తక్కువైంది.

"నేరుగా నేనే వెళ్ళి కాళ్ళావేళ్ళాబడి ప్రాధేయపడతాను. కనికరిస్తుందా సరేసరి, లేకుంటే "నా రాత ఇంతే అని గమ్మున ఊరుకుంటాను" అని నిస్పృహగా అన్నాడు బయటకొచ్చాక శంకరంతో.

వాని విచిత్ర ప్రవర్తనకి శంకరం నిజంగానే ఆశ్చర్యపడ్డాడు.

"పెళ్ళానికి పులి - పరాయి ఆడదానికి పిల్లి!" అనే అవమానకరమైన నిజం బయటపడితే కొంపలో తనకి పరువేమి మిగులుతుంది?

ఆలి అంచనాలో బొత్తిగా దిగజారిపోడూ?

ఏలటంకాదు - ఇక ఏలబడతాడు, ఆఫీసులోనేకాక, ఇంట్లో కూడా!

అటువంటి భయంకరమైనఅనుమానాలు ఎన్నో వేధించగా "ఇంటగెలిచి రచ్చగెలవ

# ఋతుసంహారం

ఇది వసంతమా!
గున్నమామిడి చిగుర్చదేమి?
ఆకులన్నియు రాలెగాని!

ఇది గ్రీష్మమా!
ఎండ వేడిమి దహింపదేమి?
కోయిల గానము విన్పించుగాని!

ఇది వర్షరువా!
నదులు పొంగి పొర్లవేమి?
మార్తాండు కిరణాలు మండించు
గాని!

ఇది శరత్కాలమా!
చల్లని వెన్నెల విరియదేమి?
వరద భీభత్స దృశ్యమ్మెగాని!

ఇది హేమంతమా!
చలిగాడ్పు వణకించదేమి!
చిరుచెమటలే తోచెగాని!

ఇది శిశిరమా!
మ్రాను ఆకుల రాల్చదేమి?
చలిమంట లెల్లెడ కన్పించెగాని!

ప్రకృతికాంత ఋతుక్రమము తప్పి
లోక వ్యవహారమెల్ల అకాలమౌట
కలిగె జగతి "ఋతుసంహారమ్మ"
కనగ!!!

—దుర్గం కృష్ణమూర్తి

దానికే" మోహన్ నిర్ణయించుకున్నాడు.

మిత్రుని దురవస్థను సానుభూతితో అర్థం చేసుకోగలిగాడు శంకరం.

"కాని నేరుగా వెడితే నాకు దర్శనం యివ్వదు. ఆఫీసులోనే "యూ కెన్‌గో" అంది. ఇంటికెడితే "గెట్ అవుట్" అనగల్దు. పెళ్ళికాని పడుచు కూడాను. అపార్థం చేసుకునేందుకు ఆస్కారం ఉంటుంది. కాళ్ళావేళ్ళా బడ్డానికి నువ్వు సిద్ధపడినా కాళ్ళను అందించడానికి ఆమె సిద్ధపడక పోవచ్చు.... ఐనా దివాలా తీసిన వాడికి పరువేమిటి చెప్పు. తట్టా బుట్టా వేలం వేశాక ముష్టి చిప్ప పట్టుకోకతప్పుతుందా. ముఖ్యంగా ఇది నీకు జీవన్మరణ సమస్య. పరువు ప్రతిష్ఠలు, మాన మర్యాదలు అని

పికులాడుతూ నువ్వు వెనకాడితే లాభం లేదు. ప్రస్తుతం ఆపద గడిచి గట్టెక్కా వంటే తరువాత తీరికగా పరువు తిరిగి సంపాదించుకోవచ్చు. హోదాతో అదే పెరుగుతుంది.... అయినా ఆలు మగల మధ్య పరువేమిటి చెప్పు. ఇలాటి ఆపత్సమయాల్లోనే ఒకరొకరు ఆదుకునేది. అర్థంలేని అభిమానాలు. దాపరికాలు పెట్టుకుంటే అనర్థానికి దారి తీస్తుంది. నాకదంతా ఎందుకు—నే చెప్పినట్టు చెయ్యి. నువ్వు 'ఊ' అంటే చాలు. మీ ఆవిడకి నేను నచ్చచెబుతాను. ఆవిడచేత ప్రమాణం కట్టించే పూచీనాది. నువు మెదలకుండా కూర్చో" అంటూ మోహన్‌కి హితబోధచేసి కడకు ఒప్పించాడు. అభిమానం చంపుకుని అతను శంకరానికి అనుమతి ప్రసాదించాడు.

హుటా హుటిగా వాళ్ళింటికి వెళ్ళి యావద్వృత్తాంతాన్ని వాళ్ళావిడకు తెలియచేసి కర్తవ్యాన్ని బోధించాడు.

"వదినా. వెంటనే మీరు పూనుకోక పోతే లాభంలేదు" అంటూ ఆమెను ప్రోత్సహించాడు.

"....కాని....నాకు బొత్తిగా నామర్దాగా ఉంది...." అని నీళ్ళు నములుతు ఆమె వెనకాడింది.

"అది కాదమ్మా. నీకే అంత నామర్దాగా ఉంటే మీ వారికెలా ఉండాలి. వారి సంగతి కూడా కొంచెం ఆలోచించు. తెలివి తక్కువలు ఎన్ని ఉన్నా, ఎవరిలో ఉన్నా మీలో మీరు సరిపెట్టుకోవాలి. తప్పులెంచడానికి యిది సమయం కాదు. ఆపదలో ఉన్న భర్తను ఆదుకోవలసిన బాధ్యత భార్యగా నీ నెత్తిన వుంది. సరిగాను.. సహధర్మ చారిణిగాను నువ్వు తప్పించుకోలేవు.... జాప్యం చెయ్యక...." అంటూ ఆమెను ఒంటే తొందర చేశాడు.

మొత్తానికి అదరగొట్టి. ఒత్తిడి చేసి బలవంతంగా ఆమెచేత ప్రమాణం కట్టించాడు.

*　　*　　*

సాయంత్రం ఆరు గంటలకనగా వెళ్ళిన మనిషి తిరిగి వచ్చేసరికి తొమ్మిది కావచ్చింది.

అట్టహాసం చేస్తూ ఆటో ఇంటి ముందు ఆగింది. మోహన్ గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి.

దిగుతూనే రిక్షావాడితో ఆవిడ ఘర్షణ పడింది. రాత్రి గనక ఎక్స్ట్రా ఇవ్వాలని వాడూ, అసలు ఆ ఇచ్చిందే శుద్ధ దండగ అని ఆవిడ వాదులాడుకున్నారు.

ఆత్రంగాను, వ్యగ్రతతోను ఎదురు చూస్తున్న శంకర్ కలగచేసుకుని ఒక పావలా చేతిలో పెట్టి రిక్షావాణ్ణి పంపించేశాడు.

ఆమె ధుమధుమలాడుతూ లోపలికి వెళ్ళిపోయింది ఆమె ధోరణి చూడగా మోహన్ గుండెలు లబలబకొట్టుకున్నాయి.

యమ నిరీక్షణ దుర్భరంగాను. దుస్సహంగాను ఉంది. కాని భార్యను అడిగి తెలుసుకునే ధైర్యం అతనిం లేకపోయింది.

మిత్రుని తరఫున వకాల్తా పుచ్చుకుని. "వెళ్ళొచ్చిన విశేషాలు చెప్పారు కాదు వదినగారు!" అంటూ ఆవిణ్ణి పలకరించాడు.

"ఉండవయ్యా కాస్త ఊపిరి పీల్చుకోనీ" అంటూ అతన్ని దులిపి పారేసింది.

కాసిని నీళ్ళు పుచ్చుకుని, ముఖం తుడుచుకుని, చేతి విసనకర్ర అందుకుని టపటప చప్పుడు చేస్తూ కసిగా విసురుకుంది.

"వెధవది. విరక్కపోయి వెళ్ళాను. తలెత్తుకోలేకపోయానంటే " విసురుకుంటూనే విసుక్కుంటోందావిడ.

మోహన్‌కి గుండెల్లో రాయిపడింది. శంకరం విపరీతంగా గాభరాపడ్డాడు.

"కొంపతీసి పోల్లావలేదుకదా?" భయ

## గాథావళి:

### మరపురాని పరిమళాల్ని నేటికీ వెదజల్లే

# మహారాణి 'జోసిఫిన్'

పారిస్ నగరానికి దగ్గరగానున్న "ఛాటే డెమాల్ మైసన్" భవనం ప్రస్తుతం మ్యూజియంగా వాడుతున్నారు. పూర్వం ఈ భవనం ఫ్రెంచి చక్రవర్తి నెపోలియన్ ప్రియభార్య అయిన జోసిఫిన్ రాణి అంతఃపురంగా వుండేది. ఈ భవనం లోపలి గోడలు ఇప్పటికీ ఆ మహారాణి శరీరానికి వాడిన కర్పూర సువాసనలు వెదజల్లుతూ వుంటాయి. 1814లో నెపోలియన్ భార్య చనిపోయిన తరువాత ఈ భవనం చాలా చేతులు మారుతూ వచ్చింది. కాని తరువాత వచ్చిన భవన యజమానులు ఆ గాఢమైన వాసనలను పూర్తిగా నిర్మూలించడానికి కంకణం కట్టుకొని ఎంతో పాటు పడ్డారు. కాని వారు చేసిన ప్రయత్నాలన్నీ పూర్తిగా వ్యర్థమైపోయాయి. శతాబ్దాలు గడచినా ఆ రాజ భవనం గోడలలో దాచుకొనిపోయిన సువాసనలు క్షణ క్షణం వెలువడుతూ ఆ మహారాణి రూపాన్ని నిరంతరం జ్ఞప్తికి తెస్తూ వింత అనుభూతిని కలిగిస్తూ ఉంటాయి.




—రుద్రరాజు అప్పలరాజు


## ఉత్తమ బాల సాహిత్యం

★ రాజాధి రాజులు — గిరిజ శ్రీ భగవాన్
★ వెర్రి వెంగళప్పలు — "
★ భూలోకంలో భూతాలమాయ — "
★ అల్లరి సూర్యం అద్భుత యాత్ర — యడవల్లి

లోపలి పేజీలలో అందమైన బొమ్మలు. త్రివర్ణ ముఖ చిత్రాలు- చిన్న బొమ్మ రిల్లా సైజు ప్రతి వెల 120 పైసలు. ఏజెంట్లకు మంచి కమీషన్.

పాపాయి బుక్స్, కాశేశ్వరరావ్ రోడ్డు, విజయవాడ—520 002.

పడుతూ ఇక ఉండబట్టలేక తెగించి అడిగేశాడు శంకరం.

"పోట్లాడేవాడివో, ఆట్లాడేవాడివో చక్కగా తప్పించుకున్నావు. నన్ను తరిమావుగాని నువ్వెళ్ళి ఉండాల్సింది" అంది అవహేళనగా

"చంపక చెప్పవమ్మా ఏం జరిగిందోను" అని ఆమెను మందలించాడు.

"జరగడానికేముంది గాడిదగుడ్డు? ఏమీ జరగలేదు" అంటూ మండిపడింది.

"అలకలు ఆపసోపాలు తీరికగా తీర్చుకుందువుగాని-ముందు కాస్త అర్థమయ్యేలా అఘోరించు" అని కోప్పడ్డాడు తన మిత్రుని తరపున పెత్తనం చెలాయిస్తూ.

"పరాయి మగాడు నన్నిట్లా గదుముతుంటే మందు మింగిన పాములాగ మెదలరేమండీ?" అంటూ ఈ సారి మొగుడిపై విరుచుకుపడింది.

మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్లైంది మోహన్‌కి.

"మందు మింగని పామువి. పోనీ ముందు నువ్వు మెదలరాదూ?" అని మరో సారి మందలించాడు సహనం హరించుకుపోయిన శంకరం.

"నువ్వు గమ్మునుండు" అంటూ చెట్టంత మగాణ్ణి జాడించిపారేసింది.

తనను ఉద్ధరించేందుకు నడుంకట్టుకున్న ఇల్లాలు ఒక వంక, కష్టకాలంలో పరమ ఆప్తునిగా ఆదుకున్న మిత్రుడు మరొక వంకా ఆ విధంగా ఘర్షణపడగా ఎవరినీ పల్లెత్తు మాటైనా అనలేక ప్రేక్షకునిలా అసహాయంగా చూస్తూ మోహన్ మౌనంగా ఉండిపోయాడు.

కడకు జోక్యం చేసుకుంటూ ఆలిని ప్రతిమాలాడు. "జరిగిన విషయమేమిటో చెప్పరాదుటే.... నీకు పుణ్యముంటుంది" అని.

"చెప్పడానికేముంది? పనివేళా వెళ్ళి తలవంపులు కొని తెచ్చుకున్నాను" అంది నిష్ఠురంగా.

"అంటే...." విపరీతంగా ఆందోళన చెంది నోరు వెళ్ళబెట్టాడు. అతనికి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

భర్త దుస్థితిచూసి మిక్కిలి జాలిపడి అతన్ని సముదాయించబోతూ హామీ యిచ్చింది. "హడిలిపోకండి........మీకు థేంక్సు చెప్పమంది!"

పరస్పర భిన్నమైన ఆమె మాటలు మోహన్‌కి అర్థం కాలేదు. అతనికే కాదు. శంకరానికీ అర్థం కాలేదు.

"నువ్వు సరిగ్గా విన్నావా? అసలు థేంక్సు అనే మాటకు అర్థం నీకు తెలుసా?"

## పాలపొడితో గులాబి జాం

మిల్కు పౌడరు : 3 కప్పులు, (Oster glaxo etc)
మైదాపిండి : ఒక కప్పు, నెయ్యి లేక డాల్డా : ఒక కప్పు, పెరుగు : ఒక కప్పు, పంచదార: 1½ కప్పులు.

ఒక స్టీలు బేసినులో మైదా, పెరుగు, మిల్కుపొడి, చిటికెడు సోడా వేసి పూరీల పిండిలా కలపాలి. Preparation సరిగా రావటము ఈ పిండిని బాగా మధించి కలుపుటమీద ఆధారపడి వుండును. కాస్త నెయ్యి చేతికి రాసుకుని ఈ పిండిని చిన్న వుండలుగా చేసుకుని దొండకాయ Shape లో కోలగా చేసి ఒక ప్లేటులో వుంచుకోవలెను. ఈలోగా స్టవ్ మీద ఒక గిన్నెలో పంచదార, సరిపడ నీరు (చేసిన జాంలో మునిగేలా) పోసి లేత పాకం- అంటే పంచదార కరిగాక రెండు నిమిషాలు వుంచి ఆర్పవలెను. బాణలిలో నెయ్యిపోసి కాగాక ఆరు లేక ఎనిమిది చొప్పున తయారు చేసి వుంచిన వాటిని వేసి సన్న సెగని వేయించి పళ్ళెములోకి తీసి ఒక నిమిషము వుంచి పాకంలో వేయవలెను. వెంటనే- వేస్తే పాకంలో కలిసి విడిపోయినట్లగును. కనుక వేయించి పళ్ళెములో ఒక నిముషము వుంచిమరీ పాకములో వేయవలెను. అన్నీ అలా వేయించి పాకంలో వేయవలెను. అవి పాకం పీల్చుకుని తినుటకు రుచిగాను, చూచుటకు ఆకర్షణీయముగాను వుండును. త్వరగా చేసుకునే వంటకం.

—శ్రీమతి ఎ. అరుంధతీరావు

"నన్ను బాధించడమొక్కటేగా మీకు తెలిసిన విద్య। నాకు అర్థం తెలియక్కర్లేదు ఆవిడ చెప్పమన్నదేదో చెబుతున్నాను. పెళ్ళి తప్పిపోవటం వల్లనే ఐ. ఏ. ఎస్. కి వెళ్ళగలిగిందిట। నాకేం కోపం లేదు. నిజానికి వారికి థేంక్సు చెప్పాలి!" అంది.

తమ చెవులను తామే నమ్మలేకపోయారు మిత్రులిద్దరు.

"కించపరచినట్లు మాట్లాడిందా?" చెప్పుతినా ధైర్యం తెచ్చుకుని తనుననే హాని నివృత్తి చేసుకోదలచి ఆలిని ప్రశ్నించాడు.

"ఛ. ఛ. ఎంతో మర్యాదస్థురాలు. వెళ్ళగానే ఇంట్లో లేదు. గంటకుపైగా ఆగాను. మొదట్లో ముభావంగా ఉంది - ఆశ్రయించేందుకు ఏమన్నా తయారయ్యానేమోనని. విషయం తెలిశాక సాదరంగాను, సరదాగాను మాట్లాడింది....కాఫీ కూడా యిచ్చింది- స్వయంగా తనే కలిపి।"

"మరి ఆ రాద్ధాంతమంతా ఏవిటి? తలవంపులని, పరువు పోయిందని...."

"కాక మరి?" అంటూ ఎదురు సవాలు చేసింది.

"మీరే ఆలోచించుకోండి. తీరా ఆవిడ ఏమందో తెలుసా? అసలు తాను మిమ్మల్ని గుర్తుపట్టనే లేదట. అట్టాటి అనుమానమే నాకూ మొదట్లో కలిగింది. మీరేదో తెలివి తక్కువగా మసలుకు మంటారని, అందుకు మిమ్మల్ని మందలించి ఉంటుందని అనుకున్నాను. కాకపోతే చూడగానే పోల్చుకునేందుకు ఆవిడ మీకు చుట్టమా? ఎప్పుడో మూడేళ్ళక్రితం పెళ్ళి చూపుల్లో చూసుకోడమంటే నాకు నమ్మకం కలగలేదు. పెళ్ళికొడుకైతే ఒళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తాడు. కాని మొహమెత్తడానికే సిగ్గుపడుతుంది పెళ్ళి కూతురు ....... కాని నమ్మ ఆలోచించ నిస్తే గా? ఒకటే తొంగారు, గాభరా, గందరగోళం, తరుముడు. చివరకు సాధించిందేమిటంటే భారీ ప్రచారం.... పబ్లిసిటీ। గుమ్మడికాయదొంగలా భుజాలు తడుముకున్నారు చెయ్యని నేరానికి క్షమాపణ చెప్పుకుని. ఆవిడగారికి బొత్తిగా అలుసైపోలేదూ? గుట్టుగా వుండే మనం నలుగురి నోటా పడి నవ్వులపాలు కాలేదూ?? ఆఖరికి ముక్కూ మొహం ఎరగని మీ కోక్లర్కు మీ పెళ్ళాంపై పెత్తనం చెలాయించేంతగా మీరు లోకువై పోలేదూ???...."

అది వింటూనే శంకరం లోకముడుచుకుని అక్కణ్ణించి ఉడాయించాడు.

"ఖర్మ.... ఇంత చేతగాని.... ఛ...."

ఇక నోటమాట రాక ఆమె పెదవులు వణికాయి.

"అంతమాట అనకే."అన్నట్లు బిక్కుబిక్కుమంటూ క్షమాపణ కోరినట్లు చేతులు ముడుచుకుని పెళ్ళాన్ని ప్రాధేయపూర్వకంగా చూశాడు.

"నా పూర్వజన్మ సుకృతం కొద్దీ దొరికావు।" అని చెప్పుతూ దండకం ముగించింది.

★